'పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి'

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్షలో విద్యార్థులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 29: పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఫీజు దీక్ష చేపట్టారు. మంగళవారం పట్టణంలోని 60ఫీట్ల రోడ్‌లో ఫీజు దీక్షనుద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ నాలుగేళ్ళుగా విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలుఎ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో పలు శాఖలకు మంత్రులు లేరని వాపోయారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఫీజు దీక్షకు వందలాది మంది విద్యార్థులు, యాజమాన్యాలు, లెక్చరర్లు, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ళ వినయ్, పులుసు శ్రావణ్, సంతోష్, మీరజ్, మనోహర్, శివ, గోపి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మై హోమ్‌కు గనుల నిర్వహణలో ఉత్తమ అవార్డు

అవార్డు స్వీకరిస్తున్న ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు

మేళ్లచెర్వు, అక్టోబర్ 29: గనుల భద్రత, ఉత్పత్తిరంగంలో మైహోమ్ సిమెంట్స్‌కు అవార్డులు లభించాయి. 'సి' గ్రూపులో వేపలమాధవరం గనులకు ప్రథమ బహుమతి, 'బి' గ్రూపులో చౌటపల్లి లైమ్‌స్టోన్ మైన్స్ తృతీయ బహుమతులు సాధించాయి. ఈ మేరకు మంగళవారం చింతలపాలెం మండలం జువారీ సిమెంట్స్‌లో జరిగిన గనుల భద్రతా వారోత్సవాల జోనల్ లెవల్ ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ ఉమేష్ మధుకర్‌రావు సావర్కర్ చేతుల మీదుగా ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు బహుమతులు అందుకున్నట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు

కోదాడ రూరల్, అక్టోబర్29: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సాగర్ ఎడమకాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కోమరబండ జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో కోదాడ డివిజన్‌స్థాయి ఎస్.జి.ఎఫ్ 68వ అండర్- 14, అండర్ -17 బాల,బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సామినేని ప్రమీల మాట్లాడుతూ క్రీడల్లో రాణించి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. అజాంబాబా, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, కౌన్సిలర్ మామిడి పద్మవతి, ఎస్ఎంసీ చైర్మన్ విజయకుమారి, డేగ శ్రీధర్, క్రీడల కన్వీనర్ కొండల్, హెచ్ఎం గోవిందు పి. ప్రకాశ్, దేవపంగు ముత్తయ్య, మాజీ సర్పంచ్ రవిగౌడ్, రామారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి రాజశేఖర్

మఠంపల్లి,అక్టోబర్ 29 : మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన మామిడి రాజశేఖర్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. టీజీపీస్సీ విడుదల చేసిన జేఎల్ పరీక్ష ఫలితాల అనంతరం జరిగిన 1:1 సర్టిఫికేషన్‌లో హిస్టరీ సబ్జెక్టు నుంచి రాజశేఖర్ జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యారు. రాజశేఖర్ మఠంపల్లిలోని వివి హైస్కూల్‌లో 10వ తరగతి,ఇంటర్,డిగ్రీ హుజూర్‌నగర్ ప్రియదర్శినీ కాలేజీలో పూర్తి చేశారు. ఓయూలో పీజీ హిస్టరీ, నల్లగొండ లో బీఈడీ పూర్తి చేశారు.

పెరటికోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

గరిడేపల్లి,అక్టోబర్ 29 : పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ అన్నారు. గడ్డిపల్లి కేవీకేలో ఏసీఏఆర్ అటారీ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో ఎస్టీ ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు పెరటి కోళ్లను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. శాస్త్రవేత్త ఎన్ సుగంధి మాట్లాడుతూ భూమి లేని రైతులు పెరటి కోళ్లను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభించడమే గాక గుడ్లు మాంసపు ఉత్పత్తితో పోషకాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త ఏ.కిరణ్,డా టి.మాధురి, కట్టెల శ్రీను పాల్గొన్నారు.

క్రషర్‌లో పడి ఆపరేటర్ మృతి

మఠంపల్లి,అక్టోబర్ 29: మఠంపల్లి మండలంలోని ఎన్వీ బ్రిడ్స్ కంపెనీలో ప్రమాదవశాత్తు క్రషర్‌లో పడి ఆపరేటర్ మృతి చెందాడు. చౌటపల్లి గ్రామానికి చెందిన వంటిపులి నరసింహారావు (36) క్రషర్ ఆపరేటర్‌గా ఆదివారం డ్యూటీలో ప్రమాదవశాత్తు క్రషర్‌లో పడిపోయాడు, తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ,. మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

దాడి చేసినవారిని కఠినంగాశిక్షించాలి : వీహెచ్‌పీ

పాలకవీడు, అక్టోబర్ 29: జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో అయ్యప్ప మాలధారణ చేసిన వెచ్చా సందీప్ పై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూపరిషత్ నాయకుడు మామిడి సత్యనారాయణ పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనారాయణకు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	ఉమ్మడి జిల్లా : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777696	తొలుపునూరి : 9182777638

అదనపు కలెక్టర్ సేవలు ప్రశంసనీయం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అదనపు కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 29 : సూర్యాపేట అదనపు కలెక్టర్‌గా బీ.ఎస్.లత అత్యుత్తమ సేవలు అందించారని ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌గా పని చేసి బదిలీపై జగిత్యాల జిల్లాకు వెలుతున్న అదనపు కలెక్టర్ బి.ఎస్.లతకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాటాడుతూ జాయింట్ కలెక్టర్‌గా లత ప్రజా సమస్యల్లో మెరుగైన సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. పార్లమెంటు, శాసనసభా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని ఆమె బదిలీపై వెళ్లడం తీరని లోటన్నారు. గతంలో కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాలలో పని చేసిన తీరును వివరించారు. జాయింట్ కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ ఎన్నికల్లో ముగ్గురు కలెక్టర్లతో పని చేయాల్సి వచ్చిందని, సహచర ఉద్యోగులు, సిబ్బందితో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించామన్నారు. సహకరించిన ఉద్యోగులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనతరం జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది జాయంట్ కలెక్టర్ బి.ఎస్.లత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఆర్డీఓలు వేణుమాదవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సీపీఓ ఎల్.కిషన్, ఎస్సీ కార్పోరేషన్ ఎడి శ్రీనివాస్‌నాయక్, జిల్లా కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల సూపరిండెంట్ శ్రీనివాస రాజు, పద్మారావు, డీటీఓ రవికుమార్, డీఆర్‌డిఓ శిరీష, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, ఎస్సీ అభివద్ధి అధికారి లత, బీసీ అభిబుద్ధి అధికారి అనసూయ, డీసీఓ పద్మ, తహసీల్దార్, ఎంపీడీఓలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల పెంపును అడ్డుకున్న ఘనత బీఆర్ఎస్‌దే

సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నూతనకల్, అక్టోబర్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను బీఆర్ఎస్ అడ్డుకొని ప్రజలపై భారం పడకుండా చేసిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. డిస్కమ్‌లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపైన భారం వేయాలనుకున్న రూ.18,500 వేల కోట్ల రూపాయాల భారన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించడంతో డిస్కమ్‌లు నిలిపివేశాయన్నారు. మంగళవారం మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాను సారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పదేళ్లలో ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మొగుళ్ల వెంకన్న, బత్తుల విద్యాసాగర్, ఉప్పల వీరయదవ్, మూరగుండ్ల సైదులు, ఏనుగ లింగారెడ్డి, వీరమల్ల యాదగిరి, ఇమ్మారెడ్డి రవి, కరుణాకర్‌రెడ్డి, సంపత్, సురేందర్, లింగయ్య ఉన్నారు.

తుంగతుర్తి, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పోరాటాలతో విద్యుత్ చార్జీల పెంపుపై ప్రభుత్వం వెనక్కు తగ్గిందని పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆంగోతు నరేష్, గోపగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, ఆకారపు రమేష్, మనోజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

- పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి

దాచారం ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు

నేరేడుచర్ల, అక్టోబర్ 29 : రాష్ట్రంలో పెద్ద సంఘమైన పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని నేరేడుచర్ల పీఆర్టీయూ సంఘం మండలాధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సోమారం, దాచారం జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ పీఆర్టీయూ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నెం ఉమాపతి రెడ్డి, మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి నాగయ్య, హెచ్ఎం బాలు, లక్ష్మయ్య, ప్రవంతి,రేణుక, సురేందర్ ఉన్నారు.

కబడ్డీ పోటీలకు 'శాస్త్ర' విద్యార్థులు

కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 29: సూర్యాపేటలో నిర్వహించిన అండర్-14, అండర్-7 కబడ్డీ బాల బాలికల డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో మండల పరిధిలోని రాయినిగూడెం సమీపంలోని శాస్త్ర పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పలువురు శాస్త్ర విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఎం. చంద్రశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐల బదిలీలు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 29: సూర్యాపేట జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. డీఎస్‌బీ సూర్యాపేటలో పని చేస్తున్న వి.మహేశ్వర్ చివ్వెంల పోలీస్‌స్టేషన్‌కు, చివ్వెంల పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న బి.వెంకటరెడ్డి సూర్యాపేట వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు, విఆర్ సూర్యాపేటలో ఉన్న బి.శ్రీకాంత్‌గౌడ్ ఆత్మకూర్.ఎస్ పోలీస్‌స్టేషన్‌కు, వీఆర్ నల్లగొండలో ఉన్న పి.మధుగుర్రంపోడ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

కృషక్ భారతి సొసైటీ సభ్యుడిగా జుట్టుకొండ

జుట్టుకొండ సత్యనారాయణ, క్రిబ్‌కో మేనేజర్ రామకృష్ణయ్యతో రవీందర్ రెడ్డి

గరిడేపల్లి,అక్టోబర్ 29 : కృషక్ భారతి కో-ఆపరేటివ్ లిమిటెడ్ సభ్యుడిగా రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ హాకా భవన్‌లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

క్రిబ్‌కో ఆర్‌జీబీ సభ్యుడిగా రవీందర్‌రెడ్డి

చిలుకూరు, అక్టోబరు 29: మండలంలోని బేతవోలు ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి క్రిబ్‌కో ఆర్‌జీబీ సభ్యుడిగా నియామకమైనట్లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన క్రిబ్‌కో సమావేశంలో రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా క్రిబ్‌కో ఆర్‌జీబీ మెంబర్‌గా నియమించినట్లు తెలిపారు.క్రిబ్‌కో మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య నియాకమక పత్రాన్ని అందించినట్లుగా తెలిపారు.

అర్వపల్లి పాఠశాలకు వాలీబాల్స్ బహూకరణ

వాలీబాల్ కిట్టును అందజేస్తున్న ప్రవీణ్ కుమార్

అర్వపల్లి, అక్టోబరు 29: అర్వపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు మంగళవారం సుమారు 5 వేల రూపాయలు విలువచేసే వాలీబాల్స్, నెట్‌ను సీనియర్ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పోలీస్ కానిస్టేబుల్ వై. ప్రవీణ్‌కుమార్ అందజేశారు. ఈసందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చాన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వి. శ్రీదేవి, విమల, స్వర్ణలత, ప్రసన్న, రమేష్, నాగన్న, అంజలి, శ్రీరాములు, పీడీ మల్లేష్ పాల్గొన్నారు.

వ్యాపార వేత్త రమేశ్‌కు పలువురి నివాళి

రమేశ్‌కు నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

నేరేడుచర్ల, అక్టోబర్ 29: నేరేడుచర్ల వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం జరిపిస్తూ అస్వస్థతకు గురై సోమవారం సాయంత్రం మృతి చెందిన నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య, టీడీపీ అధ్యక్షుడు పాల్వాయి రమేశ్ అంతిమయాత్ర మంగళవారం సాగింది. ఆయన భౌతికాయం వద్ద పలు పార్టీలకు చెందిన నాయకులు, స్నేహితులు, బంధమిత్రులు నివాళులర్పించారు. హిందు స్మశాన వాటిక లో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనను కడసారి చూసేందుకు ప్రజలు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో పట్టణంలోని ప్రధాన వీధి మొత్తం జనసంద్రంగా మారింది.

జూలకంటి నివాళి

తాను నిమ్మన సిద్ధాంతం కోసం చివరి వరకు పని చేసిన గొప్ప వ్యక్తి పాల్వాయి రమేష్ అని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పాల్వాయి రమేష్ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా పని చేశారన్నారు.జూలకంటి వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, నగేష్, అనంత ప్రకాష్, శ్రీను, కుంకు తిరపతయ్య

కాపర్ వైరు చోరీ

పెన్‌పహాడ్, అక్టోబర్ 29 : పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్ వద్ద సాగర్ ఎడమకాల్వ ఎగువన రైతులు మోటార్లతో సాగు నీటిని తరలించి సాగు చేసుకుంటున్నారు. సాగర్ ఎడమ కాల్వపై విద్యుత్ మోటార్ల వైర్లను అపహరించడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఏడాదికి నాలుగైదు పర్యాయాలు కాపర్ వైర్ చోరీకి గురికావడంతో రైతులు సాగునీరు అందక పంట నష్టపోతున్నారని వాపోయారు. పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్, అన్నారంతోపాటు జిల్లాలోని సాగర్ ఎడమకాల్వపై మోటార్లను చోరీ చేసి, కాపర్ వైరు వేరు చేసి విక్రయించుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏడాదికి నాలుగుసార్లు చొప్పున కాపర్ వైర్లు చోరీ అవుతుండడంతో ఒక్కో రైతు 5వేల నుంచి 10వేల వరకు నష్టపోతున్నారు. సోమవారం దోసపహాడ్ పరిధిలోని తండు దుర్గయ్య, జిన్న చంద్రారెడ్డి, రుషికుమార్, దామోదర్‌రెడ్డి రైతుల మోటార్లు చోరికి గురయ్యాయి. ముఠాను పట్టుకొని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు, అక్టోబరు 29: మండలంలోని బేతవోలు సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు మంగళవారం విలేకర్లకు తెలిపారు. బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని బేతవోలు, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం, సీతారాంతండ, కొమ్ముబండా తండాలకు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం

పెన్‌పహాడ్, అక్టోబర్ 29 : మండలపరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు అంజనపల్లి ముత్తయ్య అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన భౌతికకాయానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, గోవిందరావు, సతీష్, సైదులు ఉన్నారు.

ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం

నాగారంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

నాగారం, అక్టోబర్ 29 : జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని వర్ధమానుకోట గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి పూజ, ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ డి.విజయేందర్, డాక్టర్ ప్రణవి, ఆయుష్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి అంబేద్కర్, కారోబార్ శ్రీనివాసచారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: వైద్య వృత్తికి ఆది దేవుడు నాయీ బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి స్వామి జయంతి వేడుకలను నాయీ బ్రహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సురభి నర్సయ్య, గోపి సంఘం పెద్దలు ఆలేటి పెద్ద సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, ఆలేటి చిన్న సత్యనారాయణ, ఆలేటి రాంబాబు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల శ్రీహరి, సంఘ అధ్యక్షులు ఆలేటి గోపి, ఉపాధ్యాక్షులు వెన్నెల శ్రీను, వినుకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, ఉపాధ్యాక్షులు మురళి, ప్రచార కార్యదర్శి ఆలేటి రాజేష్, తూముల రాంబాబు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేద దినోత్సవం

నేరేడుచర్ల : నేరేడుచర్ల అంగన్ వాడీ కేంద్రం -6లో మంగళవారం ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆయుర్వేద వైద్యం గురించి, మన వంటింట్లో దొరికే పసుపు, అల్లం, దాల్చిన చెక్క, వాము, మిరియాలు, దనియాలతోనే చిన్న చిన్న వ్యాధులను వెంటనే దూరం చేసుకోవచ్చన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

సమావేశంలోమాట్లాడుతున్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 29: కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పోరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ నిర్మించారన్నారు. తొమ్మిది నెలల కాలంలో ప్రమాదం జరిగిన గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీఓ ప్రకారం ప్రతి సొసైటీకి ఐదేకరాల భూమిని కేటాయించాలన్నారు. సమావేశంలో మడ్డి అంజిరెడ్డి, ఎల్గూరి గోవిందు, అబ్బగాని భిక్షం, తుమ్మల సైదయ్య, కృష్ణ, నగేష్, జనార్ధన్, జేరిపోతుల క్రిష్ణ, బట్టిపల్లి నాగమల్లయ్య పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి : ఏడీ

చేప పిల్లలు పంపిణీ చేస్తున్న జిల్లా మత్స్యశాఖ అధికారి నాగుల్‌నాయక్

పెన్‌పహాడ్, అక్టోబర్ 29 : ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగుల్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్